జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

మంగళవారం | 5-8-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 416 పేజీలు: 4 వెల: రూ.7




* నిధులు దుర్వినియోగమైనట్టు ఆరోపణలు
* రూ.36లక్షలకు ఆడిట్ ఏదీ?
* మెప్మా అధికారులు, మహిళా సంఘ జిల్లా అధ్యక్షురాలు ఆగడాలపై మహిళల ఆగ్రహం
* అప్పుడు వారు.. ధర్మాన మనుషులు
* ఇప్పుడు ఎమ్మెల్యే శంకర్ పేరుతో ఆగడాలు

# మహిళా మార్ట్‌లో.. రూ.18 లక్షలు కుంభకోణం

**శ్రీకాకుళం, ఆగస్టు 4(వార్త):** మహిళల స్వశక్తి, ఆర్థిక స్వావలంబన కోసం ఏర్పడిన మహిళా మార్ట్‌లో భారీగా నిధుల దుర్వినియోగం జరిగినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మాజీ మంత్రి ధర్మాన మనుషులు ఇప్పుడు అధికార పార్టీకి అండగా వ్యవహరిస్తున్న మెప్మా సిటీ మిషనరీ మేనేజర్ వెంకటరావు, జిల్లా మహిళా సంఘాల అధ్యక్షురాలు బలగ నాగలక్ష్మి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసినవారికి అండగా నిలుస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావుకు అత్యంత సన్నిహితులుగా ఉన్న ఈ ఇద్దరూ, మహిళల ఆశలను పెట్టుబడిగా పెట్టి ధనానికి మోసాలకు పాల్పడ్డారని మహిళా సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

## మోసపూరిత హామీలు, బెదిరింపుల పర్వం..

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో, మహిళా మార్ట్ పేరుతో ప్రతి మహిళా సంఘ సభ్యురాలు దగ్గర నుంచి రూ.150 చొప్పున వసూలు చేశారు. అధికారులు ఒత్తిడి మీద 77 మంది ఆర్‌పీలు డబ్బులు వసూలు చేశారు. ఈ 77 మంది ఆర్పీలు ప్రతి ఒక్కరి దగ్గర నుంచి రూ.50 వేలకు పైగా పెట్టుబడి పెట్టించి, "ఆరు నెలల్లో మీ పెట్టుబడికి రెట్టింపు లాభం వస్తుంది" అని నమ్మబలికారు. కానీ, ఏడాది గడిచినా సగం మాత్రమే తిరిగి ఇచ్చి, ఇప్పుడు నష్టం వచ్చిందని చేతులెత్తేస్తున్నారని మహిళలు ఆరోపిస్తున్నారు. ఈ మోసాన్ని ప్రశ్నించడానికి వెళ్లిన మహిళా సంఘ సభ్యులను సిటీ మిషనరీ మేనేజర్ వెంకటరావు బెదిరిస్తున్నాడు. "ఆమె ఎమ్మెల్యే మనిషి.. ఆమెను అడగడానికి మీ స్థాయి ఏంటి?" అంటూ భయపెడుతున్నాడని, మరికొందరిని "ఇలా మాట్లాడితే మిమ్మల్ని సంఘం నుంచి తొలగిస్తాం" అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నాడని సమాచారం. ప్రభుత్వ పదవులను అడ్డుపెట్టుకొని ప్రజాధనాన్ని కాజేస్తున్న ఈ వ్యవహారంపై గత ప్రభుత్వంలో జరిగిన అవినీతికి వీరు ఇద్దరు అడ్డుపడడంతో మహిళలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ఆడిట్‌కు అడ్డుపడుతున్న అక్రమాల కట్టడి..

మహిళా మార్ట్ కోసం ఖర్చు చేసిన సుమారు రూ.36 లక్షల నిధులపై ఇప్పటివరకు సరైన ఆడిట్ జరగలేదు. ఈ అక్రమాలకు ఈ ఇద్దరు బాధ్యులేనని మహిళా సంఘాల్లో తీవ్ర చర్చ జరుగుతోంది. "రూ.18 లక్షల ఖర్చు జరిగింది కానీ ఒక్క బిల్లు కూడా చూపించడం లేదు" అని సభ్యులు ఆరోపిస్తున్నారు. ఆడిట్‌పై ప్రశ్నిస్తే, "మీకు తెలియాల్సిన అవసరం లేదు" అని సమాధానం చెప్పడం అధికారుల అహంకారానికి, అక్రమాలకు నిదర్శనమని వారు మండిపడుతున్నారు.

## బాధితులకు న్యాయం చేయాలి..

ఈ వ్యవహారం పూర్తిగా అధికార దుర్వినియోగానికి, ప్రజాధనాన్ని అపహరించడానికి నిదర్శనమని మహిళా సంఘాలు పేర్కొంటున్నాయి. మోసపోయిన బాధితులకు తక్షణమే న్యాయం చేయాలని, నిధుల మళ్లింపుపై నిష్పక్షపాత విచారణ జరిపి దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మహిళల కష్టార్జితాన్ని కాజేసిన ఈ అక్రమాలపై ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో చూడాలి.

## నిష్పాక్షిక విచారణ జరగాలి

పదవి కలిగిన వారంతా సత్యమూర్తులే అనే గట్టి నమ్మకాన్ని తునాతునకలు చేసిన ఉదాహరణ ఇది. ప్రభుత్వం స్పందించకపోతే ముందు ముందు మరిన్ని దారుణాలు చూడాల్సిందే. జిల్లా కలెక్టర్ స్పందించి మహిళా మార్ట్‌లో జరిగిన కుంభకోణంపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపడితే మరిన్ని అక్రమాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని సంఘ సభ్యులు బహిరంగంగా చెబుతున్నారు.



# ఈవ్‌టీజింగ్, ఆకతాయిల ఆటకట్టు

* కళాశాలల పరిసరాల్లో పోలీసు సిబ్బందిచే ప్రత్యేక పోలీసు పెట్రోలింగ్ * విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా విస్తృతంగా వాహనాల తనిఖీలు

**శ్రీకాకుళం క్రైం, ఆగస్టు 4 (వార్త):** విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా పోలీసులు సోమవారం వివిధ కళాశాలలు పరిసరాల్లో ప్రత్యేక పోలీసు పెట్రోలింగ్ నిర్వహించారు. ఈవ్‌టీజింగ్, ఆకతాయిలను నియంత్రించే చర్యలు చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా వాహనాలను తనిఖీలు చేశారు. జిల్లా కేంద్రంతో పాటు పోలీస్‌స్టేషన్ల పరిధిలో పోలీసులు కళాశాల పరిధిలో గల దుకాణాలు, పాన్ షాప్స్ వద్ద పొగాకు ఉత్పత్తులు, గంజాయి విక్రయాలు జరగకుండా చర్యలు చేపట్టారు. వాహనాలు తనిఖీతో పాటు ట్రాఫిక్ నియమాలు,రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. ప్రధాన చెక్ పోస్టుల వద్ద క్షుణ్ణంగా వాహనాలను తనిఖీ చేశారు. మద్యం తాగి వాహనాలు నడిపిన వారి తాటా తీశారు. రోడ్డు భద్రత నియమాలను ఉల్లంఘించిన వారిపై కొరడా ఝుళిపించారు.



# సింధూర్ విజయం.. బూటకం

* మోదీ వ్యాఖ్యాలు హాస్యాస్పదం
* ఆర్థిక, రక్షణ వ్యవస్థలు, విదేశాంగ విధానంలో ఎన్‌డీఏ ప్రభుత్వం విఫలం
* రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం మాత్రమే ఉంది
* కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి

**శ్రీకాకుళం, ఆగస్టు 4 (వార్త):** పార్లమెంట్‌లో జరుగుతున్న విషయాలపై ప్రధాన మంత్రి నరేంద్రమోదీ వ్యాఖ్యాలు హాస్యాస్పదంగా ఉందని కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి అన్నారు. ఆపరేషన్ సింధూర్ విజయం బూటకమని ఆరోపించారు. శ్రీకాకుళం నగరంలోని ఇందిరా విజ్ఞాన భవన్‌లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. పహల్‌గాంలో జరిగిన ఉగ్రదారిలో ఎందరో మహిళలు తమ సింధూరాలను కోల్పోయారన్నారు. ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో ఆర్థిక, రక్షణ వ్యవస్థలతో పాటు విదేశాంగ విధానం కూడా పూర్తిగా నిర్వీర్యమైందని పేర్కొన్నారు. ఎన్‌డీఏ ప్రభుత్వం వైఖరితో ప్రపంచ దేశాల ముందు తలదించుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. సీజ్‌ఫైర్ అమెరికా నిలుపుదల చేసిందని చెబుతోందని ఇది నిజమా.. కాదా అని రాహుల్‌గాంధీ ప్రశ్నకు సమాధానం చెప్పాలని పేర్కొన్నారు. పార్లమెంట్‌లో నెహ్రూ, ఇందిరాగాంధీ వంటి ప్రముఖులను గురించి ప్రస్తావించుకోవడంతోనే మోదీ, మంత్రులు కాలక్షేపం చేస్తున్నారని తెలిపారు. సింధూర్‌లో ఎన్‌డీఏ ప్రభుత్వం తుస్సు మందని చెప్పారు. 2014 నుంచి ఎన్డీఏ ప్రభుత్వం విదేశాంగ విధానంలో పూర్తిగా విఫలమైందని వివరించారు. పెహల్‌గామ్ దాడి తరువాత పాకిస్తాన్ మిలటరీ జనరల్‌ను అమెరికా వైట్ హౌస్‌కి పిలిచి డిన్నర్ ఇవ్వడం దారుణమని పేర్కొన్నారు. మోదీ కూడా ఒక రాజకీయ పార్టీ తరపున అమెరికా వెళ్లి ప్రచారం చేయడం ఎంత వరకు సమంజసమని పేర్కొన్నారు. ఎన్‌డీఏ ప్రభుత్వానికి ఈ ఐదేళ్లలో ఎంపీల సంఖ్యా బలం తక్కువగా ఉందని, అయినా కూడా కూటమి ప్రభుత్వం ఎంపీలు రాష్ట్ర ప్రయోజనాలు కోసం ప్రశ్నించక పోవడం బాధాకరమన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అనేది లేదని అది కేవలం తెలుగుదేశం ప్రభుత్వం మాత్రమేనని తెలిపారు. కూటమిలో ఎక్కడ బిజెపి, జనసేన పార్టీలు కనిపించే పరిస్థితి లేదన్నారు. అసలు పవన్ కళ్యాణ్ ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం రకరకాల కేసుల పేరుతో ప్రతిపక్ష నాయకులను జైళ్లలో వేస్తోందని, అనుకోని సందర్భంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వీరిని కూడా జైళ్లలో వేసే పరిస్థితి ఉంటుందన్నారు. కాబట్టి జైళ్లను అధునాతనంగా తయారు చేసే పథకాన్ని అధికార ప్రభుత్వం ప్రవేశపెట్టాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు గాదెం వెంకట త్రినాథరావు, రెళ్ల సురేష్, కిల్లి రామ్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## 'సిస్టర్లకు న్యాయం జరుగుతుంది'

**-రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ జనరల్ సెక్రటరీ ప్రతి అన్వేష్**

**ఇచ్ఛాపురం, ఆగస్టు 4(వార్త):** ఆరోపణలతో అరెస్టు కాబడిన ఆర్సీఎం సిస్టర్లు వందన, ఫ్రాన్సిస్, మేరీకి న్యాయం జరుగుతుందని రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ జనరల్ సెక్రటరీ ప్రతి అన్వేష్ అన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. క్రైస్తవం ప్రపంచ వ్యాప్తంగా విద్య, వైద్య, మౌలిక వసతుల కల్పనను క్షేత్ర స్థాయికి తీసుకెళ్లడమే గాకుండా, దశాబ్దాల నాటి పరిస్థితిని రూపు మాపిందన్నారు. కేవలం ఆరోపణలతో సిస్టర్లను అరెస్టు చేయడం ఎంతో బాధించిందన్నరు. నిజ, నిజాలు త్వరలోనే సమాజానికి తెలుస్తాయన్నారు. న్యాయ వ్యవస్థపై మరింత విశ్వాసం గౌరవం పెరిగిందన్నారు.



# సాగునీరందక..రైతు కంట కన్నీరు

**-అష్ట కష్టాలు పడుతున్న అన్నదాతలు**

**జలుమూరు, ఆగస్టు 4(వార్త):** పెద్దదూగాం వద్ద నరసన్నపేట బ్రాంచ్ కెనాల్ వద్ద ఏర్పాటు చేసిన షట్టర్లు మరమ్మతులకు గురై సాగునీరందక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వంశధార ఎడమ ప్రధాన కాలువకు గత 40 ఏళ్ల కిందట ఏర్పాటు చేసిన షట్టర్లపై కనీస పర్యవేక్షణ కొరవడింది. దీంతో అవి తుప్పుపట్టి కాలువల ద్వారా వస్తున్న సాగునీరు వృథాగా దిగువకు వెళ్లిపోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీటిని బాగు చేసి నీరందించాలని వారు కోరుతున్నారు.






## అలరించిన నాట్య ప్రదర్శన

**ఇచ్ఛాపురం, ఆగస్టు 4(వార్త):** ఇచ్ఛాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం జరిగిన పదో తరగతి(1999-2000) పూర్వ విద్యార్థుల ఆత్మీయ సభలో వెంకటేశ్వర మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ చిన్నారులు తమ నాట్య ప్రదర్శనతో అదరగొట్టారు. అప్పటి పదో తరగతి విద్యార్థిని నీలాపు చిన్నారి స్రవంతి చక్కని హావభావాలతో నృత్యాన్ని ప్రదర్శించింది. నీలాపు నిహారికతో అద్భుతంగా నాట ప్రదర్శన ఇచ్చింది. ఈ సందర్భంగా ప్రత్యేక అతిథులు రిటైర్డ్ మాస్టర్లు.. అకాడమీ అధ్యక్షుడు చిన్నా గురుస్వామిని సత్కరించారు. చిన్నారులకు జ్ఞాపికలు అందించారు.

## తల్లి పాల విశిష్టతపై అవగాహన



**ఇచ్ఛాపురం, ఆగస్టు 4(వార్త):** ఇచ్ఛాపురం ప్రభుత్వ సామాజిక హాస్పిటల్‌లో తల్లి పాల విశిష్టతపై అవగాహన కల్పించారు. డాక్టర్ దేవేందర్ రెడ్డి, డాక్టర్ శిల్ప, నెహ్రూ యువ కేంద్రం వలంటీర్ హంగర్ బెహరా తదితరులు పాల్గొన్నారు.

# దళిత కుటుంబానికి న్యాయం చేయాలి



**జలుమూరు, ఆగస్టు 4(వార్త):** టెక్కలిపాడుకు చెందిన దళితుడైన దివ్వలస రమణకు 1976లో ప్రభుత్వం ఇచ్చిన ఐదు సెంట్లు నివేశన స్థలములో 1996లో ప్రభుత్వ ఆర్థిక సహాయముతో పక్కా ఇల్లు నిర్మించుకొని నివసిస్తున్నారు. అయితే ఆ స్థలములోని నిర్మాణాన్ని తొలగించి సుమారు ఒక సెంటు స్థలాన్ని పెత్తందారుడు చెంచల కృష్ణమూర్తి ఆక్రమించారు. దీనిపై వెంటనే ఉన్నతాధికారులు విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని బాధితుడు కోరారు. తమ వ్యవసాయ భూమిని కూడా కృష్ణమూర్తి కలిపేసుకున్నట్లు వాపోయారు. ఈ విషయాన్ని రమణ ప్రజా సంఘాల నాయకులకు మొరపెట్టుకున్నారు. దీనిపై వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గంగారావు మాట్లాడుతూ జిల్లా అధికారుల వెంటనే స్పందించి దళిత కుటుంబానికి న్యాయం చేయాలని, ఆక్రమించిన స్థలాన్ని అప్పగించాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రత్యక్ష ఆందోళన చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఆక్రమిత స్థలాన్ని ఆయనతో పాటు సవరియ్య, తలసముద్రం మోహనరావు, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఆర్.సురేష్‌బాబు పరిశీలించారు.

## యోగాసన పోటీల్లో

# శ్రీకాంత్ మహంతి ప్రతిభ



**ఇచ్ఛాపురం, ఆగస్టు 4(వార్త):** నరసన్నపేటలో జరిగిన జిల్లాస్థాయి యోగాసన పోటీల్లో ఇచ్ఛాపురంనకు చెందిన శ్రీకాంత్ మహంతి ప్రతిభ కనబరిచారు. జాతీయ యోగాసన స్పోర్ట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన పోటీల్లో 28 నుంచి 35 వయస్సు గ్రూప్‌లో సంప్రదాయ ఆసన ట్విస్టింగ్‌లో మొదటి బహుమతి సాధించారు. పాలేపు సాయి జగదీష్ 14 నుంచి 18 వయస్సు గ్రూప్‌లో పై రెండు విభాగాల్లో మొదటి, రెండో బహుమతి సాధించారు. వీరిని ఎమ్మెల్యే బెందాళం అశోక్ అభినందించారు.

# ఐసీడీఎస్‌కు అంగన్‌వాడీ సెల్‌ఫోన్లు అందజేత



**పలాస, ఆగస్టు 4(వార్త):** అంగన్‌వాడీ కార్యకర్తలకు ప్రభుత్వం అందించిన సెల్ ఫోన్లను సోమవారం కాశీబుగ్గ ఐసీడీఎస్ కార్యాలయానికి అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.గణపతి, యూనియన్ అధ్యక్షురాలు యం.మంజులాకుమారి, కార్యదర్శి బి.సునీత మాట్లాడుతూ ఆన్‌లైన్ వర్క్ చేయాలంటే 5జీ నెట్‌వర్క్ కలిగిన ట్యాబ్‌లు గానీ, సెల్‌ఫోన్‌లు గానీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతవరకు ఆఫ్‌లైన్‌లోనే వర్క్ చేస్తామని తెలిపారు. అనంతరం వినతిపత్రాన్ని సమర్పించారు. బి.చామంతి, కె.సరస్వతి, బొౕకర సునీత, యం.కరుణ, ఆర్.భవాని, ఇందుమతి, యస్.నిర్మల, ఆర్.పార్వతి, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

**కొత్తూరు, ఆగస్టు 4(వార్త):** ఆన్‌లైన్ విధులను నిర్వర్తించలేమని అంగన్వాడీలు కొత్తూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయానికి సోమవారం తమ మొబైల్ ఫోన్లను అప్పగించారు. ఇకపై సెంటర్‌లో హాజరు, లబ్ధిదారులకు ఆహార సరుకుల పంపిణీ తదితర కార్యక్రమాలు రికార్డు పద్ధతిలో అవలంభిస్తామని వారు తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడీలు మాట్లాడుతూ ఫుడ్ రెగ్యులేషన్ సిస్టమ్‌ను రద్దు చేయాలని, కొత్తగా ప్రారంభించనున్న మాతృ వందనం పథకాన్ని అంగన్వాడీ సిబ్బందికి మళ్లించరాదని కోరారు. అంగన్వాడీ కేంద్రాల నిర్వహణకు అందించిన ఫోన్లు, పోషణ ట్రాకర్, బాల సంజీవిని యాప్స్ వంటి అప్లికేషన్లను సరిగ్గా సపోర్ట్ చేయడం లేదని, ఫొటో క్యాప్చర్, ఓటిపి, ముఖ గుర్తింపు ద్వారా సరుకుల పంపిణీ విధానంతో అనేక సాంకేతిక సమస్యలు ఎదురవుతున్నాయన్నారు. సరుకులు ఒక్కసారిగా రాకపోవడం, ఇంటర్నెట్, సర్వర్ సమస్యలు కూడా లబ్ధిదారులకు ఇబ్బందులు కలిగిస్తున్నాయని వివరించారు.

అన్ని యాప్స్‌ను కలిపి ఒకే యాప్‌గా రూపొందించాలని, ముఖ గుర్తింపు ద్వారా హాజరు విధానాన్ని రద్దు చేయాలని, సెంటర్ నిర్వహణకు నాణ్యమైన ట్యాబ్లెట్లు, 5జీ నెట్‌వర్క్ అందించాలని, వేతనాలు పెంచాలని, మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా మారుస్తూ జీవో జారీ చేయాలని, గ్రాట్యుటీ, జీవోలో మార్పులు చేయాలని, హెల్పర్లకు ప్రమోషన్ గైడ్లైన్స్ రూపొందించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకుడు శిర్ల ప్రసాద్, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు కె.వి. హేమలత, యస్. అనురాధ, కె.లక్ష్మి, ధనలక్ష్మి, నీరజ, సుదీర్ష, విజయ, రజని, బోడమ్మ, శ్రీలత, మధురవేణి తదితరులు పాల్గొన్నారు.



## నృత్య పోటీల్లో దీక్షిత ప్రతిభ

**ఇచ్ఛాపురం, ఆగస్టు 4(వార్త):** భారతీయ విద్యా కేంద్రం సంభాగ్ స్థాయి శ్రీకాకుళం, మన్యం, విజయనగరం జిల్లాలకు సంబంధించి నిర్వహించిన పోటీల్లో కథా కథనం ఏకపాత్రాభినయంలో కేలడీ చెన్నమ్మ పాత్రకు వెంకటేశ్వర మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ విద్యార్థిని బల్లెడ శ్రీదీక్షితకు ప్రథమ బహుమతి లభించింది. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. తను భారతీయ విద్యా కేంద్రం అనుబంధ సంస్థ కవిటిలోని ఆర్ష విజ్ఞాన భారతి పాఠశాలలో ఆరో తరగతి చదువుతోంది.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## మందసలో తల్లిపాల వారోత్సవాలు

**మందస, ఆగస్టు 4(వార్త):** మందసలోని సెక్టార్-1 పరిధిలో మందస-5 అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు జరిగాయి. గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. బాలింతలకు పాలు ఇచ్చే విధానం వివరించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ పీఓ పెద్దింటి అరుణ, మందస మెడికల్ ఆఫీసర్ మౌనిక, సూపర్ వైజర్లు సీహెచ్‌వీ రామలక్ష్మి, పి.జయలక్ష్మి, జె.లక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు, పీహెచ్‌ఎన్‌ఎం, మహిళ పోలీస్ తదితరులు పాల్గొన్నారు.





## వ్యవసాయ విక్రయ స్టాల్‌కు విశేష స్పందన

**కొత్తూరు, ఆగస్టు 4(వార్త):** కొత్తూరు ఎంపీడీవో కార్యాలయం వద్ద సోమవారం ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్‌కు విశేష స్పందన లభించింది. దీనిని జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ మేనేజర్ పూజారి సత్యనారాయణ ఆదేశాల మేరకు ఎంటీ సూర్యనారాయణ నేతృత్వంలో నిర్వహించారు. ఈ స్టాల్‌లో విక్రయించిన కూరగాయలు మొఖలింగం, భూదేవి ఏటీఎం మోడల్ ద్వారా అందించబడ్డాయి. ముఖ్యంగా అమ్మకానికి వచ్చిన ఉత్పత్తుల్లో వంగ, కాకర, అరటికాయలు, అరటి పండ్లు, తోటకూర, గోంగూర, ముల్లంగి, మునగ కాయలు, సారకంద, కొబ్బరికాయలు, చిక్కుడు, బీర, బెండకాయలను ప్రజలు కొనుగోలు చేశారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో ఉత్పత్తి చేసిన ఈ కూరగాయలు వినియోగ దారుల ప్రశంసలు పొందాయి. కార్యక్రమంలో ఎంఈవో శ్రీనివాసరావు, యూనిట్ ఇన్చార్జి రవి, ఐసీఆర్‌పీ చిన్నా, ముఖలింగం, బాలకృష్ణ, భూదేవి, ఇతర కొనుగోలు దారులు పాల్గొన్నారు.

## వేధింపులు నిలిపివేయాలి



**పలాస, ఆగస్టు 4(వార్త):** ఆశాలపై అధికారులు, ఏయన్‌యంల వేధింపులు ఆపాలని డిమాండ్ చేస్తూ పీహెచ్‌పీ అధికారులకు వారు సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి యన్.గణపతి మాట్లాడుతూ ఆశాలకు ఒక జాబ్‌చార్ట్ ఉందని, అవి కాకుండా అదనపు పనులు అప్పగిస్తూ.. ఏయన్‌యంలు, అధికారులు వేధించడం సరికాదన్నారు. ఏయన్‌సీ టార్గెట్లు విధించడం, వ్యాక్సిన్ కిట్లు తెమ్మని ఒత్తిడి చేయడం, అదనపు సర్వేలు అప్పగించడం వంటి పనులు చెప్తూ, చెయ్యలేమని చెప్తే దుర్భాషలాడడం, వేధించడం సరికాదన్నారు. భవిష్యత్‌లో ఎటువంటి వేధింపులు జరిగినా ఆశాలతో సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సభిత పాత్రో, యల్.లక్ష్మి, జ్యోతి మహంతి, పుణ్యావతి, బి.స్వాతి, సుందరి తదితరులు పాల్గొన్నారు.



## దివ్యాంగుడికి మద్దతుగా..
## వైసీపీ నాయకుల ఆందోళన

**పలాస, ఆగస్టు 4(వార్త):** పలాస నియోజకవర్గం ఎమ్మెల్యే గౌతు శిరీష వైఖరిని నిరసిస్తూ వైసీపీ నాయకులు కాశీబుగ్గ పోలీసు స్టేషన్ ఎదుట సోమవారం ఆందోళనకు దిగారు. మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి, మాజీ మంత్రి సీదిరి అప్పలరాజుపై నోరు పారేసుకున్న ఆమెపై మండిపడ్డారు. పలాస మండలం సుమ్మాదేవికి చెందిన దివ్యాంగుడు దున్న బాలకృష్ణను సైకో అని, బాస్టర్డ్ అంటూ వ్యక్తిగత దూషణలు చేసిన శిరీషపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం వైసీపీ శ్రేణులు మూకుమ్మడిగా ఎమ్మెల్యే శిరీషపై కాశీబుగ్గ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ డొక్కరి దానయ్య, ఎంపీపీ ప్రతినిధులు ఉంగ సాయికృష్ణ, ఉప్పరపల్లి ఉదయకుమార్, వైసీపీ నాయకులు దువ్వాడ రవి, బమ్మిడి దుర్యోధనరావు, శిష్టు గోపి, బత్తిని హేమేశ్వరరావు, గుజ్జు జోగారావు, దువ్వాడ మధుకేశవరావు తదితరులు పాల్గొన్నారు.



# అంగన్‌వాడీ కేంద్రాల్లో ముమ్మర తనిఖీలు

**-జాతీయ వార్తా కథనాలకు స్పందన**

**(సరుబుజ్జిలి)**

కొన్ని రోజులుగా జాతీయ వార్తా పత్రికలో వచ్చిన కథనాలకు సి.డి.పి.ఓ. గీత స్పందించారు. సరుబుజ్జిలి మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో సోమవారం ఆకస్మిక తనిఖీలు జరిపారు. వీరభద్రపురం, నంది కొండ కాలనీ, పెద్దపాలెం కేంద్రాలను పరిశీలించి నట్లు ఆమె తెలిపారు. కేంద్రాల్లో అందుబాటులో ఉన్న లబ్ధిదారులతో మాట్లాడాడన్నారు. పలు కేంద్రాలలో పరిసరాలు చక్కదిద్దమని చెప్పి నట్లు తెలిపారు. ప్రస్తుతం మలేరియా, టైఫాయిడ్ అధికంగా ఉన్నందున పిల్లల సంరక్షకులకు తగు సలహాలు అందించాలని కార్యకర్తలకు ఆదేశించామన్నారు. తల్లి పాల వారోత్సవాలలో భాగంగా ప్రతిబిడ్డ తల్లికి తల్లిపాలతో కలిగే ప్రయోజనాలు తెలియపరిచామన్నారు. రేషన్ సరుకుల పంపిణీ, పిల్లలకు రోజువారీ అందించే ఆహారంలో ఎలాంటి పొరపాట్లు జరిగినా ఉపేక్షించమని, తక్షణం షోకాజ్ నోటీసు అందించనున్నట్లు తెలిపారు. తన దృష్టిలో కొన్ని కేంద్రాలపై ఫిర్యాదులు ఉన్నాయని, తనిఖీలో రుజువైతే తప్పకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

నందికొండ కాలనీ కేంద్రాన్ని సెక్టార్ పరిశీలకులు అమ్మన్నమ్మ, పెద్దపాలెంను జానకిలక్ష్మి పరిశీలించగా,



వీరభద్రపురం కేంద్రాన్ని స్వయంగా సి.డి.పి.ఓ. గీత పరిశీలించారు.







జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
www.jatheeyavaartha.com
03 Aug 2025 - Page 4

లబ్ధిదారులు లేకుండానే అంగన్‌వాడీ సరుకుల పంపిణీ

-అంగన్‌వాడీ కార్యకర్తల ఇష్టారాజ్యం
-పట్టించుకోని అధికారులు
(సరుబుజ్జిలి)

# రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

**-పలాస శాసనసభ్యురాలు గౌతు శిరీష**

**-కళింగదళ్ రిజర్వాయర్ నీరు విడుదల**

**-మందస పీహెచ్‌సీ, చిన్నకోస్టా ఆశ్రమ పాఠశాల ఆకస్మిక తనిఖీ**



**మందస, ఆగస్టు 4(వార్త):** రైతులకు అండగా కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ఉంటుందని పలాస శాసనసభ్యురాలు గౌతు శిరీష అన్నారు. సోమవారం ఆమె బుడారసింగిలో కళింగదళ్ రిజర్వాయర్‌కు జలహారతి ఇచ్చి రైతులకు సాగునీరు విడుదల చేశారు. అనంతరం రైతులతో ఏర్పాటు చేసిన శిరీష మాట్లాడుతూ కళింగదళ్ రిజర్వాయర్‌కు పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేపడతామన్నారు. రైతులకు సాగునీరు సకాలంలో అందించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం గత ఐదేళ్లలో సాగునీటి ప్రాజెక్టులను గాలికి వదిలేసిందని, రైతులు పండించిన పంటను అమ్ముకోవడానికి ఇబ్బందులు పడ్డారన్నారు. కూటమి ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పంటకు గిట్టుబాటు ధర కల్పించి, స్థానికంగా అమ్ముకునే వీలు కల్పించారని తెలిపారు. అనంతరం మండలంలో సుడిగాలి పర్యటన జరిపారు. మందస ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, అక్కడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లు, సిబ్బంది వివరాలు తెలుసుకున్నారు. డాక్టర్ల పని తీరును అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి పరిసరాలు శుభ్రంగా ఉంచా లని, మౌళిక సదుపాయాలు ఏమైనా అవసరం ఉంటే తెలియజేయాలని కోరారు. మంచి వైద్యాన్ని ప్రజలకు అందించాలని వైద్యులకు ఆదేశించారు. చిన్నకోస్టా ఆశ్రమ పాఠశాలను కూడా సందర్శించారు. హెచ్‌ఎం, డిప్యూటీవార్డెన్‌లతో మాట్లాడి, విద్యార్థుల సంఖ్య, సిబ్బంది వివరాలను తెలుసుకున్నారు. విద్యార్థినిలను చక్కగా చూసుకోవాలని, మంచి భోజనం పెట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, అధికారులు, కార్యకర్తలు, ఆయా గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం విఫలం



**కొత్తూరు, ఆగస్టు 4(వార్త):** రాష్ట్రంలో రైతాంగం తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్న ఈ సమయంలో కూటమి ప్రభుత్వం పూర్తి స్థాయిలో విఫలమైందని కొత్తూరు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శించారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర కాలం పూర్తయినా రైతులకు వాస్తవంగా ఏ సహాయమూ అందలేదని వారు వ్యాఖ్యానించారు. రైతులకు అందాల్సిన రైతు భరోసా నిధులు అందరికీ సమానంగా అందక, కొంతమందికి మాత్రమే పడటం, రైతు భరోసా కేంద్రాల్లో ఎరువులు అందక ప్రైవేట్ డీలర్లను ఆశ్రయించాల్సిన పరిస్థితి రావడం వంటి అంశాలను వారు ప్రస్తావించారు. వర్షాలు లేక పంటలు మాడిపోతున్న ఈ సమయాల్లో, పెరిగిన ఎరువుల ధరలు, రాయితీలు లేని పరిస్థితులు, బ్యాంకు రుణా లపై వడ్డీలు మాఫీ చేయకపోవడం రైతులను తీవ్ర ఇబ్బందుల్లో నెట్టేస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైసీపీ మండల నాయకులు వ్యవసాయ అధికారిని కలిసి సమస్యలను వివరించారు. యూరియా అవసరం 1050 టన్నులుగా ఉండగా, కేవలం 300 టన్నులు మాత్రమే ప్రభుత్వం అందించిందన్నారు. డీఏపీ 750 టన్నులు అవసరమవుతుండగా, కేవలం 130 టన్నులు మాత్రమే పంపిణీ చేశారని పేర్కొన్నారు. రైతు కన్నీటిని ఏ ప్రభుత్వమూ గౌరవించకుండా ముందుకు సాగలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, రైతులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంపీపీ సవర సావిత్రి, మండల అధ్యక్షులు ఆనందరావు, పిఏసిఎస్ మాజీ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, పారాపురం ఎంపీటీసీ లక్ష్మీనారాయణ, మెట్టూరు బిట్టు 2 సర్పంచ్ ధర్మ, ఎస్సీ సెల్ అధ్యక్షులు మురపాక శంకరరావు, చింతాడ నారాయణరావు, సవర రమేష్ పాల్గొన్నారు.

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## విజయవాడ వర్క్ షాప్‌నకు కమిషనర్ రామారావు

**పలాస, ఆగస్టు 4(వార్త):** విజయవాడ వర్క్‌షాప్‌నకు పలాస మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు సోమవారం హాజరయ్యారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ వారి ఆధ్వర్యంలో సమాచారం, విద్య, కమ్యూనికేషన్ రంగాలను పురపాలక సంఘాల్లో అభివృద్ధి పరచే విషయమై మంత్రి పి.నారాయణ అధ్యక్షతన విజయవాడలో జరిగిన వర్క్ షాప్‌లో ఆయన పాల్గొన్నారు.



# భాషను సరిచేసుకోండి

**-హుందాగా మాట్లాడండి**

**-ఎమ్మెల్యేశిరీషకు -మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు హితవు**

**- చులకన చేసి మాట్లాడితే సహించేది లేదు**

**పలాస, ఆగస్టు 4(వార్త):** భాషను సరిచేసుకోండని, చులకలన చేసి మాట్లాడితే సహించేది లేదని, రెచ్చగొట్టే మాటలు మాట్లాడవద్దని, ప్రజలకు మంచి చేసే అభివృద్ధిలో పోటీ పడదామని మాజీమంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు.. ఎమ్మెల్యే శిరీషకు హితవు పలికారు. సోమవారం ఆయన జీఎంఈలోని ప్రగతి భవన్‌లో విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆమె వాడిన భాష దిగజారుడుతనమేనన్నారు. నీచమైన రాజకీయాల చేయలేకే తాను ఓడిపోయా నని, ఓడిపోయినంత మాత్రాన చేతకాని వాళ్లు కారని, మళ్లీ ప్రజా పక్షాన పోరాడ తామని, పోటీలో ఉంటామని, తాము గెలిచేటప్పుడు ఆమె తగిన మూల్యం చెల్లించు కోక తప్పదన్నారు. ఆమెకు చేతనైతే సాక్షి మీడియాలో వచ్చిన వార్తలపై నిలదీ యాలే తప్ప మాటిమాటికి మాజీ పశువుల మంత్రి అని సంబోధించడం రాజకీయాలకే కళంకమనాంన్నారు. కేవలం ఎమ్మెల్యే కాబట్టి మాట్లాడడం తప్ప చేసిన అభివృద్ధి ఏమీ లేదని ఎద్దేవా చేశారు. మీ తోలు బొమ్మలు మాటలు ప్రజలకి అవసరం లేదన్నారు. మీరు, మీ తాత, నాన్న ఈ ప్రాంతానికి ఏమి అభివృద్ధి చేశారో బహిరంగంగా ప్రజలకు చూపించాలని అన్నారు. హుందాగా రాజకీయాలు చేయలే తప్ప చరిత్రకారులమని చరిత్ర పుస్తకాలు చదువుకుంటే రాజకీయాల్లో పనికిరాదమ్మా అన్నారు. తనపై ఇప్పటికే ఏడు కేసులు పెట్టారని, కేసులు పెట్టినంతమాత్రాన తగ్గేదే లేదన్నారు. ప్రజాపక్షాన ప్రశ్నించడానికి తాను ఎప్పుడూ వెనుకాడనన్నారు. తాను చేసిన అక్రమాలేంటో బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఇకనైనా మీ స్థాయిని పెంచుకోవడానికి మారాలని హితవు పలికారు. నల్లబడ్లూరు కొండ, సూదికొండ ప్రజల అవసరాలకు తవ్వకాలు జరిపారే తప్ప తన స్వార్థం కోసం జరపలేదని, మీకు చేతనైతే ప్రజల్లోకి వెళ్లి తేల్చుకుందామని అన్నారు. వెంకన్న చౌదరి అధికారులకు ఫోన్లు చేసి ఎవరెవరికి భయపెడుతున్నారో..ప్రతి ఒక్కటి తన దగ్గర కూలంకూషంగా ఉందని, ఇకనైనా స్థాయిని మించి మాటలు, అధికారాన్ని అడ్డం పెట్టుకుని, దౌర్జన్యాలు ఆపాలని హితవు పలికారు. సాక్షి చానల్లో తన భర్తపై అభియోగాలు వస్తే తనను దూషించడం ఏమిటని ప్రశ్నించారు. పశువు, సైకో అంటూ ఎవరికి పడితే వారికి ఇష్టమెచ్చినట్లు మాడ్లాడితే చూస్తూ ఊరుకోవాలా అని ప్రశ్నించారు. శిరీషను సైకో అంటే తప్పేమిటన్నారు. లిక్కరు బాటిల్‌పై అదనంగా పది



రూపాయలు, ఇసుక లారీలకు సిక్కర్లుకు నెలకు ఐదు వేలు, తోపుడు బళ్లపై నెలకు వెయ్యి రూపాయలు వసూలు చేయడం నిజం కాదా అని ప్రశ్నించారు. ఓ వైశ్య కుటుంబ వ్యవహారంలో తలదూర్చి రూ.25 లక్షలు పార్టీ ఫండ్‌గా ఇవ్వాలని డిమాండ్ చేయడం తెలియదనుకుంటున్నారా అని నిలదీశారు. తన జోలికి వస్తే.. అవినీతి చెట్టా విప్పి నిద్రలేకుండా చేస్తానని హెచ్చరించారు. తాను రాష్ట్ర ప్రభుత్వ పాలసీలపై మాట్లాడతానన్నారు. తనతో అభివృద్ధిలో పోటీ పడా లని, నీచ ఆరోపణలతో కాదని హితవు పలికారు.



## అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ తెలుగుదేశం పార్టీ

**-పీఏసీఎస్ అధ్యక్షుడు వంకల కుర్మారావు**

**పలాస, ఆగస్టు 4(వార్త):** అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ తెలుగుదేశం పార్టీ అని, అభివృద్ధి, సంక్షేమం ఆ పార్టీకి రెండు కళ్లు లాంటివని పీఏసీఎస్ అధ్యక్షుడు వంకల కూర్మారావు అన్నారు. సోమవారం తలకోట గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే రాష్ట్రంలో సుపరిపాలన అందించారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు పథకాలను మెచ్చుకొని ప్రజలు పూర్తి మద్దతు తెలుపుతున్నారన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ కన్వీనర్ కుమార్‌రాజు, కో కన్వీనర్ సోమేశ్వరరావు, యూనిట్ కన్వీనర్ డల్లి ప్రసాదరావు, ముఖ్య నాయకులు మున్నా, ప్రవీణ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ధర్నా




**పలాస, ఆగస్టు 4(వార్త):** ప్రజల ధనాన్ని అదానీకి అప్పగించే కుట్రలో భాగంగా ప్రభుత్వం తెచ్చిన స్మార్ట్ మీటర్లను ప్రజలు తిప్పికొట్టాలని సీపీఎం కార్యదర్శి యన్.గణపతి, నాయకులు తెప్పల అజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. విద్యుత్ స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా రేపు విద్యుత్ సబ్ స్టేషన్ల వద్ద జరిగే ధర్నా జయప్రదం చేయాలని కోరుతూ పలాస మండలం మాకన్నపల్లి పంచాయతీలోని అన్ని గ్రామాల్లో సోమవారం వారు ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ స్మార్ట్ మీటర్లు ఇళ్లకు బిగిస్తే ప్రజా ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. కార్పొరేట్ల లాభాల కోసం ప్రజలను బలిచేస్తారా అని ప్రశ్నించారు. సర్ చార్జీలు, ఇంధనపు చార్జీలు పేరుతో ఇప్పటికే వేస్తున్న విద్యుత్ బిల్లుల భారం ప్రజలు మోయలేకపోతున్నారన్నారు. పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు టి.రాజు, యం.రాజు, జుత్తు లోకనాథం, జుత్తు సంతోష్, జుత్తు రాజారావు, జి.నీలకంఠం, టి.సత్యవతి, బి.సాయమ్మ, టి.చిన్నపిల్ల తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబును గెలిపించి.. ప్రజలు ఓడిపోయారు!

**-బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీలో వైసీపీ నేతలు**

**పలాస, ఆగస్టు 4(వార్త):** చంద్రబాబును గెలిపించి.. ప్రజలు ఓడిపోయారని పలాస పట్టణ వైకాపా నాయకులు అన్నారు. సోమవారం వారు 14, 15 వార్డుల్లో బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు ఎన్నికల్లో గెలవడం కోసం ప్రజలకు ఎన్నో సాధ్యం కాని మోసపురితమైన హామీలు ఇచ్చారని, కానీ సీఎం అయిన తరువాత ఒక్క హామీ కూడా నెరవేర్చకుండా ప్రజలకు ఏవిధంగా వెన్ను పోటు పొడిచాడు అనే విషయం ప్రజలకు గుర్తుకు తెస్తూ రచ్చబండ కార్యక్రమం ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ పట్టణ అధ్యక్షులు శిష్టు గోపీ, వైస్సార్సీపీ పట్టణ ఉపాధ్యక్షుడు మునిసిపల్ సీనియర్ కౌన్సిలర్ గుజ్జు జోగారావు, 14వ వార్డు కౌన్సిలర్ బెల్లాల శ్రీనివాసరావు, 15వ వార్డు కౌన్సిలర్ బల్ల రేవతి శ్రీనివాస్, వైస్సార్సీపీ పట్టణ కార్యదర్శి సిందిరి నరేష్, కుమార్ షాహు, సూరాడ మోహన్, వైస్సార్సీపీ పలాస నియోజకవర్గం ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు అంబటి ఆనందరావు, వైస్సార్సీపీ సీనియర్ నాయకులు బడగల బల్లయ్య, వైస్సార్సీపీ పట్టణ మాజీ అధ్యక్షుడు, కౌన్సిలర్ సనపల సింహాచ లం, పట్టణ ప్రధాన కార్యదర్శి కర్రి మాధవరావు వైస్సార్సీపీ పట్టణ ఉపాధ్యక్షుడు నర్తు వెంకటరమణ, వైస్సార్సీపీ పట్టణ యువజన అధ్యక్షుడు పోతనపల్లి హరిప్రసాద్, వైస్సార్సీపీ పలాస నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షుడు తూముల శ్రీనివాసరావు, మునిసిపల్ కౌన్సిలర్లు దున్న సత్యం, పప్పుల ప్రసాదరావు, సవర సోమేశ్వరరావు, పిచ్చుక అజయ్, వైస్సార్సీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి బిరాటి వల్లభారావు, వైస్సార్సీపీ పట్టణ కార్యదర్శులు రంది రాజారావు, మార్పు రాము, వైస్సార్సీపీ నాయకులు, సాసుమాను శ్యామసుందర్, గజ్జి బాలయ్య, రాంబాబు పాల్గొన్నారు.



## వైసీపీ బలోపేతానికి కృషి

**- మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు**

**పలాస, ఆగస్టు 4(వార్త):** పలాస నియోజకవర్గంలో వైసీపీ బలోపేతానికి కృషిచేయాలని పలాస మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అన్నారు. పలాస మండలం పెదంచల, గంగువాడ గ్రామాల్లో రచ్చబండ కార్యక్రమం మాజీ జడ్పీటీసీ వడిశ హరిప్రసాద్‌తో కలిసి ఆయన సోమవారం నిర్వహించారు. గ్రామ వైఎస్ఆర్ పార్టీ సీనియర్ నాయకులు పైల వెంకట్రావు ఆస్మాన్ బాలరాజు, గ్రామ పెద్దలతో పార్టీ బలోపేతంపై చర్చించారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వైయస్సార్ అని, పేదల కోసం పార్టీ పుట్టిందని చెప్పారు. కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు దువ్వాడ శ్రీధర్, సర్పంచ్ మరడ భాస్కర్ రెడ్డి, వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు గొర్ల వేణు, డబ్బేరు నాగభూషణం, వల్లభ వైకుంఠరావు తదితరులు




# ఎప్పటికప్పుడు అర్జీలు పరిష్కరించాలి

**శ్రీకాకుళం,ఆగస్టు4(వార్త):** ఎప్పటికప్పుడు అర్జీలు పరిష్కారం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికలో ఆయన జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ తో కలసి అర్జీదారుల నుండి అర్జీలు స్వీకరించారు. స్వీకరించిన అర్జీలలో రెవెన్యూ, గ్రామీణాభివృద్ధి శాఖ, పంచాయతీ రాజ్, మున్సిపల్ కార్పొరేషన్, జిల్లా పంచాయతీ, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, సాంఘిక సంక్షేమ శాఖ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా విద్యాశాఖ, సర్వే అండ్ లాండ్ రికార్డులు, వ్యవసాయం, డ్వామా, మహిళా శిశు సంక్షేమం, తదితర శాఖల సమస్యలపై 140 అర్జీలుస్వీకరించారు. అర్జీలు స్వీకరణలో ట్రైనీ కలెక్టర్ పృథ్వీ రాజ్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, డిఆర్డిఏ పిడి కిరణ్ కుమార్, జడ్పీ సీఈవో ఎల్ఎన్ వి శ్రీధర్ రాజ ఉన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### వజ్రోత్సవాల్లో 75 ఐకాన్స్ ఏర్పాటు

1950లో శ్రీకాకుళం జిల్లా ఏర్పాటయ్యిందని, వజ్రోత్సవాలు ఘనంగా నిర్వహించాలన్నారు. శ్రీకాకుళం ఔన్నత్యాన్ని చాటి చెప్పే విధంగా వజ్రోత్సవాలు నిర్వహించాలని చెప్పారు. హెరిటేజ్, గొట్టా బ్యారేజి నిర్మాణం, పొందూరు ఖాదీ, పలాస జీడిపప్పు ఫ్యాక్టరీ ఏర్పాటు, చరిత్ర కలిగిన దేవాలయాలు, తదితర వాటిపై వివరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే వివిధ కమిటీలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. 75 ఐకాన్స్ అంటే ఆయా ప్రాంతాల్లో ప్రాచుర్యంలో ఉన్న ఐటమ్స్ ఏర్పాటు చేయనున్నట్లు



వివరించారు. వజ్రోత్సవాల్లో శ్రీకాకుళం చరిత్ర వివరించాలని, జిల్లాలో ఉన్న ఆయా ప్రాంతాల ప్రాచుర్యం, జిల్లాలోని ప్రముఖులు, నియోజకవర్గంలో కొన్ని స్థలాలను గుర్తించి అభివృద్ధి చేయడం వంటి కార్యక్రమాలు చేయనున్నట్లు చెప్పారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా వచ్చే వివిధ రకాల దరఖాస్తులను పరిశీలించి ప్రజలకు సేవలందించాలని అధికారులను ఆదేశించారు. కార్యాలయాల్లో క్యూ ఆర్ కోడ్ డిసిప్లే చేయాలన్నారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546